వనదేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క

సమ్మక్క గద్దె వద్ద పూజలు చేస్తున్న సీతక్క , అధికారులు

తాడ్వాయి, జూన్ 28 : ఆదివాసీ గిరిజన దైవాలైన మేడారం సమ్మక్క-సారలమ్మలను శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖల మంత్రి సీతక్క దర్శించుకున్నారు. కలెక్టర్ దివాకర్ టీఎస్, ఐటీడీఏ పీవో చిత్రా మిశ్ర, అదనపు కలెక్టర్ శ్రీజలతో కలిసి మంత్రి అమ్మవార్ల దర్శనానికి వెళ్లగా పూజారులు, దేవాదాయశాఖ అధికారులు డోలివాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు సమ్మక్క-సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలపై పసుపు, కుంకుమ, బెల్లం, నూతన వస్త్రాలు, పూలు, పండ్లు సమర్పించి గిరిజన సాంప్రదాయ పద్ధతుల్లో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వారికి పూజారులు అమ్మవార్ల ప్రసాదం అందజేశారు.

ఇండ్ల స్థలాల కోసం మంత్రికి వినతి

ఏటూరునాగారం : తమకు ఇండ్ల స్థలాలు, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ శంకరాజుపల్లి గ్రామానికి చెందిన గిరిజనులు మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. ఇండ్ల నిర్మాణంతోపాటు ప్రత్యేక గూడెం ఏర్పాటుకు అటవీ అధికారులతో అనుమతులు ఇప్పించాలని వారు కోరారు. అలాగే ఏటూరునాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు.

రామప్పలో టూరిజం అధికారుల పూజలు

అభివృద్ధి పనుల పరిశీలన


రామప్ప ఆలయం వద్ద టూరిజం అధికారులు

వెంకటాపూర్, జూన్ 28 : మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీప్రసాద్, టూరిజం కార్పొరేషన్ ఎండీ న్యాలకొండ ప్రసాద్‌రెడ్డిలు అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్‌లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంలో శాలువాలతో సన్మానించి, ఆశీర్వచనం చేశారు. ఆలయ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ ద్వారా తెలుసుకుని రామప్ప శిల్పకళ అద్భుతంగా ఉందని కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. రామప్ప దేవాలయ సందర్శనకు ముందు ప్రసాద్ పథకంలో నిర్మాణమవుతున్న ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్, పుడ్‌కోర్టు, షాపింగ్ క్లాంపెక్స్ తదితర పనులను పరిశీలించారు. పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని సూచించారు. వారి వెంట ఉమ్మడి జిల్లా టూరిజం అధికారి శివాజీ, అధికారులు సరిత, నాథన్, ఏఈ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తాం

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

భూపాలపల్లి రూరల్, జూన్ 28 : భూపాలపల్లి సింగరేణి ఏరియాలో ఓసీ-2 ఉపరితల గని తవ్వకాల కోసం అధికారులు స్వాధీనం చేసుకున్న భూములు, ఇళ్లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్ట పరిహారం చెల్లిస్తామని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం గడ్డిగానిపల్లి గ్రామంలో సింగరేణి అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించగా అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఓసీ-2 ఉపరితల గని తవ్వకాల్లో గడ్డిగానిపల్లి గ్రామంలో సుమారు 522 మంది భూములు, ఇళ్లను కోల్పోతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వారికి కేటీకే-8 ఇంక్లైన్ రహదారి సమీపంలోని మెడికల్ కాలేజీ పక్కన ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద ఇంటి స్థలాలు ఇచ్చి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఇండ్ల స్థలాల్లో 60 ఫీట్ల రోడ్డు వేయాలని, అంతర్గత రోడ్లు నిర్మించాలని, దేవాలయాలు కట్టించాలని గ్రామస్తులు అధికారులను కోరగా వారు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఆర్డీవో మంగీలాల్, సింగరేణి జీఎం అబీబ్ హుస్సేన్, తహసీల్దార్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి విరమణ సహజమే

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

డీఈవో దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్, విద్యాశాఖ అధికారులు

భూపాలపల్లి రూరల్, జూన్ 28 : ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమేనని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీఈవో రాంకుమార్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్ రాహుల్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎదురైన సవాళ్లు సులువుగా పరిష్కరిస్తూ డీఈవో ముందుకు వెళ్లారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం డీఈవో దంపతులను ఎమ్మెల్యే, కలెక్టర్ ఘనంగా సన్మానించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఈవో కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

VEHICLES FOR SALE
TS03FD4727 BAJAJ PULSAR 220 SF/ New /2021, TS26H4743 TVS RAIDER 125CC Disc/ New/ 2023, TS 26H2474 TVS XL 100/ New/ 2022, TS24H8434 HONDA SP SHINE/ New/ 2023, TS24G6833 YAMAHA R15 V4/ New/ 2022, TS24H4388 HERO HF Delux/ New/ 2022, TS16UB9678 Ashok Leyland Dost RLS BS IV/ Used/ 2019, TS24TR3190 TVS XL 100/ New/ 2023.
KANAKADURGA FINANCE LTD
Cell: 6302490793

CHANGE OF NAME
I, KALLURI VIJAYA SRI (New Name), previously called KALLURI VIJAYA LAXMI (Old Name), R/o. H.No. 3-118, Raghavareddipet Village, Tekumatla Mandal, Jayashankar Bhupalpally Dist.- 506356, T.S., India. and solemnly declare.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

'అమ్మ ఆదర్శ' పనుల్లో వేగం పెంచాలి

- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ
- చిట్యాల, మొగుళ్లపల్లి మండలాల్లో పనుల పరిశీలన

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

చిట్యాల, జూన్ 28 : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం చిట్యాల మండ లం జడల్‌పేట గ్రామ శివారు గాంధీనగర్, భీష్మనగర్ ప్రాథమిక పాఠశాల, మొగుళ్లపల్లి మండలం ఆరెపల్లి ప్రాథమిక పాఠశాల, ఇస్సిపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల లోని విద్యార్థుల సృజనాత్మకత, అభిరుచులను అడిగి తెలుసుకున్నారు. చిట్యాల మండలం రామచంద్రాపురం ప్రాథమిక పాఠశాలలో అంగన్‌వాడీలకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమా న్ని సందర్శించి పలు సూచనలను అందజేశారు. విద్యార్థులను యూనిఫాం, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారా లేదా అని అడిగారు. పాఠశాల ఆవరణ, టాయిలెట్స్‌ను శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలన్నారు. మంచి విద్యాబోధన, డిజిటల్ క్లాస్ రూ మ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమంలో భాగం గా పాఠశాలల్లో విద్యుత్, తరగతి గదు లు, మరుగుదొడ్లు, కిచన్ షెడ్లు, ప్రహరీ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. పను లు పూర్తిచేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

చిట్యాల సివిల్ దవాఖాన తనిఖీ

స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, వార్డులను సందర్శించి రోగులతో ముచ్చటించారు. ప్రభుత్వ వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమయం ప్రకారం విధులకు హాజరై, రోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు. త్వరలోనే దవాఖాన నిర్వహణపై సమీక్ష నిర్వహించి సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులు, వైద్య సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట తహసీల్దార్ మొయినుద్దీన్, ఎంపీడీవో జయశ్రీ, ఎంపీవో రామకృష్ణ, ఆర్ఐ రాజు, సూపరింటెండెంట్ జీడి తిరుపతి, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

బ్యాంకర్లు నిర్దేశించిన రుణాలు మంజూరు చేయాలి

కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, జూన్ 28: బ్యాంకర్లు నిర్దేశించిన రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో 2024-25 జిల్లా వార్షిక రుణ ప్రణాళికను బ్యాంకర్లతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతనం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. బ్యాంకర్లు ప్రాధాన్యత రంగాలకు కేటాయించిన లక్ష్యాలను సాధించాలన్నారు. 2024-25లో రూ.2,223.41 కోట్ల రుణ మంజూరుకు కమిటీ ఆమోదించినట్లు చెప్పారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, మహిళా సంఘాలకు కేటాయించిన రుణాలను మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. 12 రంగాలకు రూ.1991.55 కోట్ల రుణాల మంజూరు లక్ష్యం కాగా, రూ.1,453.32 కోట్లు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. వీధి వ్యాపారులకు మొదటి విడుత మంజూరు చేసిన రూ.10, రూ.20వేలు చెల్లించిన 186మందికి రూ.50వేలు మంజూరు చేయాలన్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాను నీతిఅయోగ్ ఆస్పిరేషనల్ జిల్లాగా ప్రకటించిందని, జిల్లాలో 50 కామన్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. రేగొండలో బ్యాంకు బ్రాంచ్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు అందజేయాలని ఎల్డీఎంకు సూచించారు. జిల్లాలో చేపలు, డ్రాగన్ పండ్ల తోటలు, గొర్రెల పెంపకానికి మంచి అవకాశాలు ఉన్నాయని, బ్యాంకర్లు యూనిట్లకు రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్డీఎం తిరుపతి, ఆర్బీఐ నోడల్ అధికారి అలీబాబా, నాబార్డు ఈజీఎం రవి, డీఆర్డీవో నరేశ్, వ్యవసాయ అధికారి విజయ్‌భాస్కర్, ఉద్యానవన అధికారి సంజీవరావు, మత్స్యశాఖ అధికారి అవినాశ్ పాల్గొన్నారు.

గంగారం చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

టీజీఎండీసీ సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

కాటారం, జూన్ 28 : మండలంలోని గంగారం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న టీజీఎండీసీ చెక్ పోస్ట్‌ను ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇసుక క్వారీల నుంచి లారీల్లో ఓవర్‌లోడ్‌తో ఇసుక తరలించడం, వే బిల్లులు లేకుండా జీరో దందాను అరికట్టడానికి ఎస్పీ చెక్‌పోస్ట్‌ను సందర్శించి లారీలను తనిఖీ చేశారు. టీజీఎండీసీ సిబ్బందితో మాట్లాడారు. ఇసుక అక్రమ రవాణా జరుగకుండా చూడాలన్నారు. ఏ సమాచారం ఉన్నా పోలీసులకు అందించాలని ఆదేశించారు. టీజీఎండీసీ సిబ్బంది అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి, ఎస్సై మ్యాక అభినవ్ ఉన్నారు.

కాళేశ్వరం రాణాను తనిఖీ చేసిన ఎస్పీ

కాళేశ్వరం : కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఎస్పీ కిరణ్ ఖరే ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి సిబ్బందితో సమావేశమయ్యారు. మండలంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఇసుక క్వారీల విషయంలో చట్టపరమైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఉండడం వల్ల ఆరోపణలు వస్తున్నాయన్నారు. అనంతరం ఎస్పీ స్వయంగా పూసుకుపల్లి ఇసుక క్వారీ వద్దకు వెళ్లి పరిశీలించారు. కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి ఉన్నారు.

'బాధితులకే ఫ్రెండ్లీ పోలీసింగ్'

మహదేవపూర్, జూన్ 28 : బాధితులకు మాత్రమే ఫ్రెండ్లీ పోలీసింగ్ వర్తిస్తుందని ఎస్సై పవన్‌కుమార్ అన్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో అనుమానితులు సంచరిస్తే పోలీసులకు సమాచారమివ్వాలన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు డ్రై డే

కాటారం, జూన్ 28 : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు కాటారం పీహెచ్‌సీ వైద్యాధికారి మౌనిక ఆదేశాల మేరకు శుక్రవారం పలు గ్రామాల్లో డ్రై డే పాటించారు. దోమల నివారణకు ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్లలో నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

2న 'రైతు బంధు'పై సర్వసభ్య సమావేశం

మహదేవపూర్, జూన్ 28 : మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయ ఆవరణలో జిల్లా సహకార అధికారి ఆధ్వర్యంలో జూలై 2న ఉదయం 11 గంటలకు రైతు బంధు విధివిధానాలపై ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి మండలంలోని సంఘసభ్యులు, రైతులు సకాలంలో హాజరు కావాలని కోరారు.


పీవీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జూనియర్ కళాశాల అధ్యాపకులు

ఘనంగా పీవీ జయంతి వేడుకలు

మహదేవపూర్, జూన్ 28 : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో శుక్రవారం భారత మాజీ ప్రధాని, స్వర్గీయ పీవీ నర్సింహారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ చిత్ర పటానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జున్ను విజయ్‌కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య, అధ్యాపకులు డీ శ్రీనివాస్, చంద్రపల్కల ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

మహదేవపూర్, జూన్ 28 : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అంబటిపల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామారావు సూచించారు. శుక్రవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పెద్దంపేట గ్రామంలో డ్రై డే నిర్వహించారు. గోళాలు, డ్రమ్ముల్లో నిల్వ ఉన్న నీటిని వైద్య సిబ్బంది పారబోశారు. దోమల నివారణ, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి సృజన్, ఏఎన్ఎం శ్రీలత పాల్గొన్నారు.

బొగ్గు బ్లాక్‌లను సింగరేణికే అప్పగించాలి

సీపీఎం జిల్లా నాయకుడు రాజయ్య

అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

కృష్ణ కాలనీ, జూన్ 28 : దేశంలోని బొగ్గు బ్లాక్‌లను సింగరేణి సంస్థకే అప్పగించాలని సీపీఎం జిల్లా నాయకుడు వెలిశెట్టి రాజయ్య, గుర్రం దేవేందర్, ఆత్కూరి శ్రీకాంత్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని నిరసిస్తూ అంబేద్కర్ సెంటర్ వద్ద కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లాభాల్లో నడుస్తున్న సింగరేణికి బ్లాక్‌లను అప్పగిస్తే కార్మికులకు మరింత న్యాయం చేకూరడంతో పాటు సంస్థ అభివృద్ధి చెందుతుందన్నారు. బొగ్గు బ్లాకులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. మందమర్రి ఏరియాలోని శ్రావణపెల్లి బొగ్గు బ్లాక్‌ను సైతం కార్పొరేట్ శక్తులకు ఇచ్చేందుకు వేలం వేశారన్నారు. రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రిఆ ఉన్న కిషన్‌రెడ్డి సింగరేణి రక్షణ కోసం అనేక దఫాలుగా సింగరేణి ప్రాంతంలో పాదయాత్రలు చేసిన సందర్భాలున్నాయని, బొగ్గు శాఖ మంత్రిగా ఉన్న ఆయనే బొగ్గు బ్లాకులకు వేలం వేయడం దురదుష్టకరమన్నారు. కార్యక్రమంలో నాయకులు కుమ్మరి రాజు, ఆకుదారి రమేశ్, నూనెటి నరేశ్, ఆత్కూరి శ్రీధర్, సీహెచ్ రవికుమార్, ప్రభాకర్, బాపు, సాంబయ్య, ప్రభాకర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వంగాల లక్ష్మి, ఎన్‌పీఆర్‌డీ నాయకులు గడప శేఖర్, మహేందర్ పాల్గొన్నారు.

మద్యం ప్రియులకు అడ్డా.. పల్లె ప్రకృతి వనం

పంగిడిపల్లి ప్రకృతి వనంలో తాగి పడేసిన బీర్లు

టేకుమట్ల, జూన్ 28 : ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందించేందుకు కేసీఆర్ ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం వాటిపై పర్యవేక్షణ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి. టేకుమట్ల మండలం పంగిడిపల్లిలో ప్రధాన దారి వెంట ఉన్న పల్లె ప్రకృతి వనం కట్టపై ఏర్పాటు చేసిన బెంచీలపై రోజూ మద్యం ప్రియులు మద్యం సేవిస్తున్నారు. తాగిన సీసాలను అక్కడే పడేయంతో సేదతీరేందుకు వస్తున్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం మంచి ఉద్దేశంతో నిర్మించగా అధికారులు పట్టింపులేని కారణంగా మద్యం ప్రియులకు నిలయాలుగా మారడం శోచనీయం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

బాధ్యతలు చేపట్టిన కన్నాయిగూడెం ఎస్సై

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్సై వెంకటేశ్

కన్నాయిగూడెం, జూన్28 : కన్నాయిగూడెం ఎస్సైగా వెంకటేశ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై సురేశ్ ములుగు వీఆర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు బాధ్యతగా పనిచేస్తానని తెలిపారు.

ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

ములుగురూరల్, జూన్ 28 : విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్షణలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సతీశ్‌కుమార్, ఏళ్ల మధుసూదన్ శుక్రవారం సంయుక్త ప్రకటనలో కోరారు. పాఠశాలలకు అనుసంధానంగా పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో విద్యాశాఖ అధికారుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

వేలం ద్వారా రూ.45వేల ఆదాయం

ములుగురూరల్, జూన్ 28 : పోలీస్ శాఖలో పాత వాహనాల విడి భాగాలను వేలం వేయగా రూ.45,100 ఆదాయం సమకూరినట్లు అదనపు ఎస్పీ సదానందం తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు వేలం పాట నిర్వహించగా వరంగల్‌కు చెందిన గౌష్‌ఆలీ, బషీర్ మూడు లాట్ల విడి భాగాలను నగదు చెల్లించి కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పశువులు మృతి

వెంకటాపూర్/ తాడ్వాయి, జూన్ 28 : విద్యుదాఘాతానికి గురై పశువులు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వెంకటాపూర్ మండలంలోని అడవిరంగాపూర్ గ్రామానికి చెందిన దామెర శేషమ్మకు చెందిన దుక్కిటెద్దు, తాడ్వాయి మండలంలోని నర్సింగాపురం గ్రామానికి చెందిన పిట్టల పోశాలు, మల్లెబోయిన కృష్ణలకు చెందిన రెండు గేదెలు మేతకు వెళ్లాయి. మేత మేస్తూ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద వైర్లకు తాకడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందాయి. తమను ఆర్థికంగా ఆదుకోవాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరారు.

బరాజ్ దిగువకు వెళ్తున్న వరద

మేడిగడ్డ బరాజ్‌కు 8,790 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

మహదేవపూర్, జూన్ 28 : కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో అంతర్భాగమైన లక్ష్మీ(మేడిగడ్డ) బరాజ్‌కు వరద కొనసాగుతున్నది. శుక్రవారం బరాజ్ ఇన్‌ఫ్లో 8,790 క్యూసెక్కులు రాగా అంతే మొత్తంలో దిగువకు విడుదల చేస్తున్నారు. భారీ వరద కారణంగా బరాజ్‌లోని ఏడో బ్లాక్ వద్ద చేపట్టిన మరమ్మతు పనులకు ఆటంకం ఏర్పడింది. సీకెంట్ ఫైల్స్ కటింగ్ పనులు, కుంగిన పియర్‌ల వద్ద ఏర్పడిన పగుళ్లలో సిమెంట్, కెమికల్‌తో గ్రౌటింగ్ చేస్తున్నారు. అప్ డౌమ్ స్టీమ్‌లో వద ప్రవాహానికి అడ్డుగా ఉన్న మట్టిని తొలగించే పనులకు వరద పెరగడంతో పనులు ఆలస్యం అవుతున్నాయి. భారీ యంత్రాలను ఒడ్డుకు చేర్చారు. వరద ప్రవాహం మరింత పెరిగితే పనులు పూర్తిగా నిలిచిపోయే అవకాశం ఉంది.

జూలై 1న రామప్ప నీటి విడుదల

వెంకటాపూర్, జూన్ 28 : పాలంపేట గ్రామంలోని రామప్ప చెరువు నీటిని జూలై 1వ తేదీన ఖరీఫ్ పంట సాగు కోసం విడుదల చేయనున్నట్లు ఇరిగేషన్ డీఈ రవీందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఈ మాట్లడుతూ రామప్ప చెరువు ఒగరు కాలువ ఆయకట్టు 3100 ఎకరాలు, సోమికాలువ 1100 ఎకరాలు, బూర్గుకాలువ 400 ఎకరాలు, వీర్లకాలువ 380 ఎకరాలు, కొత్త కాలువ 200 ఎకరాలు మొత్తం 5180 ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు నీటిని విడుదల చేయనున్నట్లు డీఈ తెలిపారు.

హెచ్‌బీటీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ములుగురూరల్, జూన్ 28 : మండలంలోని బండారుపల్లి మోడల్ పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు హిందీ బోధించడానికి హవర్లీ బెస్ట్ టీచర్(హెచ్‌బీటీ) పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎన్ శోభారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి జూలై 2వ తేదీ లోపు ఆసక్తి గల అభ్యర్థులు అర్హత సర్టిఫికెట్లు పాఠశాలలో అందించాలన్నారు. 3వ తేదీన డెమో నిర్వహించి ఎంపిక చేయనున్నట్లు ఆమె తెలిపారు.

'బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి'

వెంకటాపూర్, జూన్ 28 : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలరక్ష భారత్, విద్యాశాఖ ఆధ్వర్యంలో సేఫ్ బ్యాక్ టూ స్కూల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బడీడు పిల్లలు బడిలోనే ఉండాలని నినాదాలు చేశారు. పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం జనగాం బాబురావు, బాలరక్షక్ ప్రతినిధి రవికుమార్ మాట్లాడుతూ పిల్లలకు పాఠశాల అత్యంత సురక్షితమైన ప్రదేశమన్నారు. బడీడు పిల్లలను బడికి పంపించాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు

వెంకటాపురం (నూగూరు), జూన్ 28 : మండల పరిధిలోని నాయకుల గూడెం గ్రామంలో కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సేంద్రియ వ్యవసాయం, కిచెన్ గార్డెన్ల పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు